క్లుప్తంగా

రైతులకు అందుబాటులో ఎరువులు

రామన్నపేట : యాసంగి సీజన్‌లో పంటలను సాగు చేస్తున్న రైతులకు అవసరమైన ఎరువులు రామన్నపేట సింగిల్‌విండో కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, సీఈఓ గూడూరు జంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరమండల్ కంపెనీకి చెందిన 28-28-0, 14-35-14, ట్రిగోల్డ్, సల్ఫర్‌మాక్స్, నానోజ్యామ్, డీఏపీ గోదావరి, 20-20-01-3, సూపరు, ఐపీఎల్ పొటాష్ మార్క్‌ఫెడ్‌కు చెందిన యూరియా అందుబాటులో ఉన్నాయన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వాతి నక్షత్రం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమన్నానారాయణ నామస్మరణ చేస్తూ భక్తులు 21 సార్లు ఆలయ ప్రదక్షిణ చేశారు. అనంతరం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, గంజి నరేష్, కొత్తమాసు నవీన్, జెల్ల వెంకటేశం, కోట సుధాకర్, కె. ఇంద్రారెడ్డి, కూనూరు సుధాకర్, కె.నర్సింహాచారి, గంగాపురం ప్రవీన్, లింగస్వామి, శీల నాగభూషణం, నర్సింహ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాద్‌లో వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. గ్రామానికి వచ్చే బునాదిగాని కాలువను అభివృద్ధి చేసి స్థాయిలో సాగు నీరందించాలని కోరారు. గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేగూరి మల్లేశం, చేగూరి జంగయ్య ,వెలిమినేటి సురేష్ , గణేష్ రెడ్డి , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే పీఏసీఎస్ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న లింగాల భిక్షం గౌడ్

గుండాల : రైతుల అభివృద్ధే పీఏసీఎస్ ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్ అన్నారు. గురువారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 అర్థ వార్షిక పరిపాలన నివేదికను చదివి వినిపించారు. అర్ధవార్షిక జమా ఖర్చుల ఆమోదంపై తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు విద్యాసాగర్‌రెడ్డి, ఉప్పలయ్య, బక్కయ్య, కొమురయ్య, అయిలయ్య, బాల కొమురయ్య, పి.అంజయ్య, సువర్ణ, సీఈవో నాగయ్య పాల్గొన్నారు.

వాజ్‌పేయికి నివాళి



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

రామన్నపేట : అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వెల్లంకి గ్రామంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు మదూరి ప్రభాకర్‌రావు, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివక్రిష్ణ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు తాటిపాముల లింగస్వామి నాయకులు గంట శ్రీనివాస్‌రెడ్డి, మదూరి వెంకటేశ్వర్‌రావు, గంజి శ్రీనివాస్, చిక్క బాబురావు, బత్తుల శ్రీనివాస్, మొగిలి నాగరాజు, జువ్వగోని మధు, రవ్వ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ సింగన్నగూడెం చౌరస్తా వద్ద అండర్‌పాస్ మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ సభ్యుడు పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ గ్యాస్ పక్కదారి

- వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్న డొమెస్టిక్ సిలిండర్లు
- హోటళ్లు, టీకొట్లు, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లలో యథేచ్ఛగా వినియోగం
- పట్టించుకోని సంబంధిత అధికారులు



అంకిరెడ్డిగూడెం స్టేజీ వద్ద డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న టిఫిన్ సెంటర్ నిర్వాహకులు



జాతీయ రహదారి వెంట ఉన్న ఓ హోటల్‌లో వాడుతున్న డొమెస్టిక్ సిలిండర్

చౌటుప్పల్ రూరల్ : గృహ అవసరాలకు వినియోగించాల్సిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు చౌటుప్పల్ మండలంలో పక్కదారి పడుతున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు అందించే సబ్సిడీ వంటగ్యాస్‌ను కొంతమంది వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్‌లో కొనుగోలు చేసి తమ వ్యాపారానికి వినియోగిస్తున్నారు. దీంతో పట్టణంలోని ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లు, టీకొట్లు, వీధుల్లో, ప్రధాన కూడళ్లలో, జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసుకున్న ఏ హోటల్‌లో చూసినా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లే దర్శనమిస్తున్నాయి. నిబంధనలు తుంగలో తొక్కి నిర్భయంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడుతున్న పట్టించుకునే నాథుడే లేడు. క్లోదుటే గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా జోరుగా సాగుతున్న పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారన్న విమర్శలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

ధర తగ్గుతుందనే..

కమర్షియల్ సిలిండర్ల గ్యాస్ ధరతో పోల్చితే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు కొంత తక్కువ ధరకు వస్తుండడంతో వ్యాపారులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వైపే మొగ్గు చూపుతున్నారు.డెలివరీ బాయ్‌లే ప్రధాన సరఫరాదారులుగా ఉంటూ ఒక్కో సిలిండర్‌కు రూ.200 నుంచి రూ.400 ల వరకు అదనంగా తీసుకుని సిలిండర్ ఇస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. వ్యాపార అవసరాలకు డొమోస్టిక్ గ్యాస్ సిలిండర్లు విచ్చలవిడిగా వినియోగిస్తున్న సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ దందాను జోరుగా నిర్వహించే గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సిలిండర్లను సరఫరా చేయడానికి వినియోగిస్తున్న వాహనాలకు గ్యాస్ ఏజెన్సీ పేరు లేకుండా నడుపుతుండడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయొద్దని ధర్నా



సిమెంట్ పరిశ్రమ గేటు వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

రామన్నపేట : రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయొద్దని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. గురువారం సిమెంట్ పరిశ్రమ గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ ముగిసి రెండునెలలు దాటినప్పటికీ ప్రభుత్వ వైఖరి వెల్లడించపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని.. పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ ఏర్పాటు పనులు ప్రారంభిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానగొండ వెంకటేశ్వర్లు, ఎర్ర కాటమయ్య, అంతటి సత్తయ్య, సాగర్ల శేఖర్, అంతటి నర్సింహ, గుణగంటి మల్లేశం, కల్లూరి జంగయ్య, శానగొండ రామచంద్రం, దావనూరి ప్రశాంత్, రేపాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో వీర్ బల్ దివస్

భువనగిరి : పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం వీర్ బల్ దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా గురు గోవింద్ సింగ్ చిత్రపటానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను కొనియాడారు. వీర బల్ దివస్ జిల్లా కన్వీనర్ వైజంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వర్ల నర్సింగరావు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్త, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు లక్ష్మి నారాయణ గౌడ్, పట్నం కపిల్, దేవేందర్, మాదురి, మాడవి, చిత్రలేఖ, నర్సింహ, వినోద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి మండల పూజా మహోత్సవం



సహస్ర కలశ స్థాపన పూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు, భక్తులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజా మహోత్సవంలో భాగంగా గురువారం వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో సహస్ర కలశ స్థాపన కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం,కలశపూజ, హోమం నిర్వహించారు. అనంతరం నరేందర్ శర్మ ఆధ్వర్యంలో పడి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయిత రాములు, మంచాల ప్రభాకర్, దిడ్డి సత్యం, శ్యాంసుందర్ ఘటాని, రాములు, వేణుమాధవ్, రాజశంకర్, శ్రీనివాస్, సోమన్న చంద్రశేఖర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

శబరిమలకు బయలుదేరి వెళ్లిన అయ్యప్పస్వాములు

పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయం నుంచి అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయలుదేరి వెళ్లారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శబరిమలకు బయలుదేరి వెళ్లిన వారిలో రాచర్ల రమేష్, రత్నపురం శ్రీశైలం,తోటకూర కృష్ణ, కత్తిస్వామి, వీరన్న, బాలస్వామి, ప్రవీణ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణ దేవాలయంలో గురువారం పట్టణ కేంద్రానికి చెందిన కొమిరెల్లి శివసంతోష్‌రెడ్డి-సంతోషిని, దామెర గ్రామానికి చెందిన నారెడ్డి అభినందన్‌రెడ్డి -మేఘన దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ని శ్రీ అయ్యప్పస్వామి మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తొర్పునూరి నర్సింహ్మా, చెరుకు అశోక్, చెవగోని మహేష్, మల్లేష్, నాగరాజు, బత్తుల మల్లేష్, రాము, గణేష్, శ్రీకాంత్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాచప్ప సమితి సభ్యులు, భక్తులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండలోని ప్రాచీన శ్రీలక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో గురువారం స్వామిఅమ్మవార్ల కల్యాణాన్ని రాచప్ప సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో రాచప్ప కమిటీ సభ్యులు, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల మనోభావాలను దెబ్బ తీయొద్దు



మాట్లాడుతున్న గడ్డమీది రవీందర్‌గౌడ్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆలయ ఈఓ, కాంగ్రెస్ నాయకులు భక్తుల మనోభావాలు దెబ్బ తీసేవిధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆలయ ఈఓ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పని చేస్తూ, ఎమ్మెల్యే వచ్చే సమయం వరకు భక్తులను గిరి ప్రదక్షిణ చేయకుండా ఆపుతున్నారని విమర్శించారు. సమావేశంలో నాయకులు ఆరె శ్రీధర్‌గౌడ్, పేరబోయిన సత్యనారాయణ యాదవ్, ఆవుల సాయి యాదవ్, దావూద్, యాకూబ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు చీరిక సంజీవరెడ్డి అన్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట నిర్వహించ తలపెట్టిన నిరహార దీక్షకు సంబంధించిన కరపత్రాలను గురువారం మండలంలోని పంతంగి గ్రామంలో ఆవిష్కరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బోయ యాదయ్య, శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, నేరడి మహేష్, నాయకులు బోయ మధు, మీసాల లింగయ్య, సిద్దగోని శ్రీకాంత్, బర్రె పెరియార్‌రాజు, ఆనగంటి బొందయ్య, గుడ్డేటి సుర్జిత్, లింగస్వామి, మహేష్, వెంకటేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యతో సతమతం



వరంగల్ - హైదరాబాద్ రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. పట్టణ కేంద్రంలో పెరుగుతున్న షాపింగ్ మాల్స్, వస్త్ర దుకాణాలు, షో రూమ్స్ అనుగుణంగా సరైన పార్కింగ్ ప్రదేశాలు లేకపోవడంతో రోడ్డుపైనే అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతున్నారు. దీనికి తోడు ఇరుకు రహదారులు కావడం, సర్వీసు రోడ్డులో టీ, టిఫిన్ సెంటర్లు, ఇతర వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలమైంది. దీంతో సాధారణ ప్రజలు ఏదైనా పనితో రోడ్డుపై అడుగు పెట్టాలంటే హడలెత్తిపోతున్నారు. నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చలాన్ల వసూళ్లలో పెట్టిన శ్రద్ధ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపడంలో లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

పేదలకు భూములు పంచిన ఘనత సీపీఐదే



భువనగిరిటౌన్ : పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సీపీఐ నాయకులు



చౌటుప్పల్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు



ఆలేరులో సీపీఐ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు



మోత్కూరు : పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : దున్నేవానిదే భూమి అనే నినాదంతో తెలంగాణ సాయుధ పోరాటం చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘన చరిత్ర సీపీఐదేనన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. పట్టణ కేంద్రంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలను గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వినాయచౌరస్తా వద్ద పార్టీ జెండాను ఆయన ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోమన సబిత, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సామల శోభన్ బాబు, చింతల మల్లేశం, పెంటయ్య, బద్దం వెంకట్‌రెడ్డి, కూరాకుల అబ్బులు, ఎస్కే అమీర్, రేష్మ, కోలా మంజుల, అస్మా బేగం ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం

చౌటుప్పల్ : ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం సీపీఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రైతాంగ సాయుధ పోరాటంతో దేశ వ్యాప్తంగా పది లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసిన ఘనత సీపీఐదేనన్నారు. వందేళ్లలో ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించి అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. ఈ నెల 30న నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రామలింగం, శంకర్, వెంకటేష్, రెహమాన్, రాములు, సుధాకర్, నర్సింహ్మా, అంజయ్య, భిక్షపతి, మంకులు, కృష్ణ, పాపయ్య, యాదయ్య, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కేఆర్ భవన్‌లో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, సహాయ కార్యదర్శి గొలుసుల యాదగిరి, చాపల అంజయ్య, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు బుషిపాక నర్సింహ, నాయకులు జంగ నర్సయ్య, తొంట తిరుపతి, మొగుళ్ల శేఖర్ రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, దొండ రాములు, ఎం.డి.అబ్బాస్ అలీ, చేతరాశి సత్తయ్య, మొగుళ్ల తిరుపతిరెడ్డి, తాడూరి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు సింగారం, కొరటికల్, సర్వేపల్లి, పల్లెర్ల, కూరెల్ల, రహీంఖాన్‌పేట, పోతిరెడ్డిపల్లి, రాఘవాపురం గ్రామాల్లో గురువారం సీపీఐ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ మండల శాఖ కార్యదర్శి మారుపాక వెంకటేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, నాయకులు బొబ్బల లాల్‌రెడ్డి, యాస బుచ్చిరెడ్డి, కల్వల నర్సయ్య, జక్క దయాకర్‌రెడ్డి, సోలిపురం లింగారెడ్డి, తాల్లపెల్లి నర్సయ్య, రాజమణి పాల్గోన్నారు.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

రామన్నపేట : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర రమేష్‌గౌడ్, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, ఊట్కూరి క్రిష్ణ, శివరాత్రి సమ్మయ్య, ఎర్ర భిక్షపతి, శంకర్, శ్రీరాజు నర్సింహ, కాడయ్య, పర్సా సుదర్శన్, క్లెం యాదగిరి, ఏనూతుల రమేష్, మల్లేష్, నర్సింహ, గాలయ్య, మల్లయ్య, దస్తగిరి, ఊశయ్య, యాదమ్మ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, పరుశరాములు, పొన్నబోయిన రవి, ఆంజనేయులు, ప్రవీణ్, మధు, రాజు, ఉదయ, స్వామి, పల్లె శ్రీనివాస్, కొరుటూరి శ్రీనివాస్, జానమ్మ, జాహ్నవి, సంపత్, భవాని, పేరపు రాములు, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శతాబ్ది ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్, పోలపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, ఎలగందుల అంజయ్య, చలగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, వస్తుపల అభిలాష్, సుద్దాల సాయికుమార్, నరిగే యాదయ్య, సల్వాద్రి రవీందర్, మచ్చ లక్ష్మీనారాయణ, మేడి దేవేందర్ పాల్గొన్నారు.

గుండాల : మండలవ్యాప్తంగా గురువారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.హరిశ్చంద్ర, సత్యనారాయణచారి, అత్తర్‌పాషా, సీమోను, వెంకటయ్య, యాదయ్య, జాని, గడ్డం చంద్రయ్య, జోసప్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కొల్లూరి రాజయ్య, మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, సిద్దులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, అన్నబోయిన వెంకటేష్, పెంటారెడ్డి, బాలరాజ్, మల్లేష్, రాధమ్మ, నరసింహ, వెంకన్న, వెంకట్‌రెడ్డి, మల్లేషం, భాగ్యమ్మ, అశోక్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రేఖల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చేడే చంద్రయ్య, నాయకులు కందుకూరి వెంకన్న, రవీందర్, బొనుగు సుదర్శన్‌రెడ్డి, నాగిరెడ్డి, నగేష్, శ్రీకాంత్, ఎడ్ల వెంకటయ్య, చుక్క అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉజ్జి యాదగిరిరావు మాట్లాడుతూ ఈ నెల 30న నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, బచ్చనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, కలకొండ సంజీవ, మంచాల సైదులు, గాలయ్య, జంగయ్య, సైదులు, కొండూరి స్వామి పాల్గొన్నారు.



రామన్నపేట : సీపీఐ జెండా ఎగురవేస్తున్న నాయకులు



సంస్థాన్ నారాయణపురం : ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు



మోటకొండూర్‌లో..

రూ.18వేల వేతనం ఇవ్వాలి

యాదగిరిగుట్ట: ఆశాలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మ డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆశా వర్కర్ల బస్సు జాత సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ, పోలీయో సర్వేలకు పారితోషికం అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో 29న నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి.బాలమణి, మంజుల టి.బాలమణి, పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ రూరల్: మండలంలోని చిన్నకొండూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు గడ్డం యాదగిరి ఇటీవల మృతి చెందాడు. సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం మృతుడి కుటుంబానికి రూ.9300లను ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చింతల సుదర్శన్, ఆదిమూలం నందీశ్వర్, గరిసె నర్సింహ, గడగొట్టి జంగయ్య, ఎలకరాజు యాదగిరి,చీమకండ్ల రామచంద్రం, చెక్క శ్రీను, అశోక్ పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

బొమ్మలరామారం : అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం,దేశెట్టి సత్యనారయణ, ప్యారారం నర్సింహ్మా, మల్లయ్య, సందీప్, శ్రీకాంత్, మైసయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి నష్టం చేస్తే ఉపేక్షించం

ఆలేరురూరల్ : కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మంగ కిరణ్ కుమార్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్, అఖిల్, కర్రె అజయ్, పర్రె రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ : ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ అన్నారు. మండల పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సామిడి లింగారెడ్డి, కొంతం ప్రభాకర్‌రెడ్డి, బొనకుర్తి హరికృష్ణ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల శ్రీహరి, ఏనుగు రవీందర్‌రెడ్డి, రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్, కొంతం బుచ్చిరెడ్డి, లింగస్వామి, శంకర్, విజయచారి, స్వామి పాల్గొన్నారు.